క్లుప్తంగా

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి


గౌరినాయుడును అభినందిస్తున్న ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. వైఎస్సార్ సేవాదళ విభాగం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల జోనల్ ఇన్‌చార్జిగా నియమితులైన జె.ఆర్.పురం పంచాయతీకి చెందిన పిన్నింటి గౌరినాయుడు మంగళవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో రణస్థలం వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, నాయకులు పచ్చిగుళ్ల సాయిరాం, దన్నాన సీతారాం, టీకే బ్రహ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

కేసుల ఛేదనలో మేటి


ఎస్సై ప్రవల్లిక

శ్రీకాకుళం: శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న మొజ్జాడ ప్రవల్లిక కీలకమైన కేసులను ఛేదిస్తూ సత్తాచాటుతున్నారు. ఈమె తండ్రి సూర్యారావు పోలీసు శాఖలో సీఐగా విశాఖపట్నం జిల్లాలో పనిచేస్తుండగా భర్త మాధవరావు విశాఖలోని ప్రభుత్వ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సూర్యారావుకు ఇద్దరు కుమార్తెలు కాగా ప్రవళిక ఎస్సైగాను, ప్రవీణ విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీరుగా పనిచేస్తూ ఎందరికో ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.

అగ్నిప్రమాద బాధితులను ఆదుకోవాలి

జి.సిగడాం: మండలంలోని బాతువ గ్రామంలో ఈ నెల 6న జరిగిన అగ్నిప్రమాదంలో 24 మంది రైతులకు చెందిన సుమారు 50 ఎకరాల తోటలు దగ్ధమయ్యాయని, బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ సర్పంచ్ పల్లెడ సన్యాసిరావు కోరారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావుకు వినతిపత్రం అందించారు.

యువ టూరిజం క్లబ్ ఏర్పాటు



మాట్లాడుతున్న జిల్లా పర్యాటకశాఖాధికారి నారాయణరావు

గార: పర్యాటక రంగంలో దర్శనీయ ప్రదేశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి అందరూ సహకరించాలని, అందులో భాగంగానే యువ టూరిజం క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా పర్యాటక శాఖాధికారి నడిమింటి నారాయణరావు అన్నారు. మంగళవారం గార మండలం కె.మత్స్యలేశంలో యువ క్లబ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఇంటాక్ అదనపు కన్వీనర్ వావిలాపల్లి జగన్నాథనాయుడు, పూర్వపు కన్వీనర్ కేవీజే రాధాప్రసాద్ , సర్పంచ్ బి.లలిత ఎర్రన్న, స్కూల్ కరస్పాండెంట్ బి.ఎర్రన్న, ప్రిన్సిపాల్ అర్జున్ చక్రవర్తి, బత్తుల గోవిందరావు, డీఏ స్వామి పాల్గొన్నారు.

కమ్మసిగడాం చెరువు ఆక్రమణల పరిశీలన

రణస్థలం: కమ్మసిగడాం చెరువు గర్భంలో అక్రమంగా నిర్మించిన భవనాలను డీఎస్పీ రవికుమార్, ఆర్డీఓ బి. శాంతిలు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకన్న చెరువు గర్భంలో 2016లో అక్రమంగా పలువురు భవనాలు నిర్మించారంటూ బవిరి వెంకటరమణ అనే వ్యక్తి లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేశారని చెప్పారు. కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్ ఆదేశాల మేరకు వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు వచ్చామన్నారు. సమగ్ర సర్వే చేపట్టి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ ఎస్.రవి, ఆర్ఐ శ్రావణి, సింక అప్పారావు పాల్గొన్నారు.

9న మహిళలకు అథ్లెటిక్స్ పోటీలు

శ్రీకాకుళం న్యూకాలనీ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 9న మహిళలకు అథ్లెటిక్స్‌లో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ సీఈవో బీవీ ప్రసాదరావు తెలిపారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల మైదానంలో గురువారం ఉదయం 9 గంటల నుంచి ఈ పోటీలు మొదలవుతాయన్నారు. కేవలం బాలికలు/మహిళలు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని స్పష్టం చేశారు.

ఘనంగా అసిరితల్లి పండగ


అమ్మవారికి ముర్రాటలు సమర్పిస్తున్న భక్తులు

శ్రీకాకుళం రూరల్: మండలంలోని లంకాం పంచాయతీ పరిధిలో అసిరితల్లి గ్రామ దేవత పండగ మహోత్సవాలు మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అమ్మవారి ఘటోత్సవం, తిరువీధి కార్యక్రమాలు గ్రామపెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కోలాటం, తప్పెటగుళ్లు, చక్క భజనలు, కోయిడాన్సుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మంత్రి ధర్మాన ప్రసాదరావు కుటుంబ సమేతంగా హాజరయ్యారు.



ప్రభుత్వ కొలువుల్లో
తల్లి, ఐదుగురు కుమార్తెలు


తల్లిదండ్రులతో ఐదుగురు కుమార్తెలు

శ్రీకాకుళం: నగరంలోని ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో పీడీగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పెంకి సుందరరావు, వైద్య శాఖలో పీహెచ్ఎన్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన పెంకి సావిత్రమ్మ దంపతులకు ఐదుగురు కుమార్తెలు. పెద్ద కుమార్తె పి.ఇందిరామణి శ్రీకాకుళం నగర పాలకసంస్థ పరిధిలోని ఏపీఎస్ఎం హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా, రెండో కుమార్తె పి.సరళీకుమారి హైదరాబాద్‌లో సీనియర్ గ్రేడ్ ఇంజినీర్‌గా, మూడో కుమార్తెగా పి.సుజాత గార మండలం బందరువానిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా, నాలుగో కుమార్తె పి.సునేత్రి బొబ్బిలి నగర పాలక సంస్థ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలిగా, ఐదో కుమార్తె పి.సురేఖ శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీరు ఎందరికో స్ఫూర్తిదాయకం.

కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్



ఏపీ భవిష్యత్‌కు బంగారు బాటలు

- ఆరు లక్షల మందికి ఉద్యోగాలు
- గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయవంతంపై కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కిరణ్

రణస్థలం: సుమారు 13 లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులతో రాష్ట్ర భవిష్యత్‌కు సీఎం జగన్‌మోహన్ రెడ్డి బంగారు బాటలు వేశారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. విశాఖలో పెట్టుబడిదారుల సదస్సు విజయవంతమైన నేపథ్యంలో మంగళవారం రణస్థలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎచ్చెర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 352 ఒప్పందాల ద్వారా రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు, 6 లక్షలకు పైగా ఉద్యోగాల కల్పన జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక స్థితి మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశ్రమల స్థాపనకు 40 వేల ఎకరాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సీఎం జగన్ పరిపాలనలో ఏపీ అద్భుతమైన అభివృద్ధి సాధిస్తోందని, దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు మీసాల సీతంనాయుడు, కాయల రమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు మీసాల వెంకటరమణ, మహంతి పెదరామినాయుడు, జరుగుళ్ల శంకరరావు, బల్లాడ జనార్దన్‌రెడ్డి, బూరాడ వెంకటరమణ, మీసాల శ్రీనివాసరావు, మూగి శ్రీరాములు, డోల వెంకటరమణ, సనపల నారాయణరావు, రెడ్డి విశ్వేశ్వరరావు, మురళీధర్‌బాబా, రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, తోలేటి వెంకటరావు, మీసాల రాంబాబు, ఎర్నేని ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వివక్ష రహిత సమాజంతోనే ప్రగతి


జిల్లా కేంద్రంలో మహిళా దినోత్సవం ర్యాలీ


ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

- మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎస్పీ రాధిక


గార: ప్రత్యేక వేషధారణలో విద్యార్థినులు


లావేరులో ముగ్గులు పోటీలు


లావేరు: ఏపీఎం మాధవీలతను సన్మానిస్తున్న ఎంపీడీఓ


శ్రీకాకుళం అర్బన్: చైర్‌గేమ్ నిర్వహిస్తున్న దృశ్యం


ఎచ్చెర్ల క్యాంపస్: మాట్లాడుతున్న న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సన్యాసినాయుడు

ఎచ్చెర్ల క్యాంపస్: సమాజంలో మహిళలు, పురుషులకు సమాన ప్రాధాన్యత ఉండాలని, వివక్ష రహిత సమాజంతోనే ప్రగతి సాధ్యమవుతుందని ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. చిలకపాలెంలోని శ్రీ శివానీ ఇంజినీరింగ్ కాలేజ్‌లో మంగళవారం జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో ఆడా మగ అనే భేదం చూపించకూడదన్నారు. మగ పిల్లలకు మితిమీరిన స్వేచ్ఛ ఇవ్వటం, ఆడపిల్లలను ఇంటికే పరిమితం చేసి ఆంక్షలు అమలు చేయటం వల్ల మహిళా సాధికారిత సాధ్యం కావటం లేదన్నారు. నచ్చిన రంగంలో మహిళలు రాణించాలన్నారు. అనంతరం సీనియర్ అధ్యాపకురాలు పద్మావతిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వై.శ్రీనివాసరావు, మేనేజ్‌మెంట్ సభ్యులు దుర్గాప్రసాదరావు, దుర్గాశ్రీనివాసరావు, ఎంఎం సాయినాథ్‌రెడ్డి, డాక్టర్ దానేటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

గార: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సర్పంచ్ బి.లలిత అన్నారు. మంగళవారం బుద్ధా పాఠశాలలో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులు వివిధ వేషధారణలతో అలరించారు. మహిళలకు జరుగుతున్న ఇబ్బందులు, ఇంట్లో వ్యవహార శైలి వంటి విషయాలపై ప్రదర్శించిన నాటిక ఆలోచింపజేసింది.

ఖజానా కార్యాలయంలో..

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా ఖజానా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన చైతన్య సుధా వెల్ఫేర్ సంస్థ ఫౌండర్ డాక్టర్ జి.సుమతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలన్నారు. కుటుంబ వ్యవస్థలో తల్లి పాత్ర కీలకమని చెప్పారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన అవసరం

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళల కోసం ప్రభుత్వాలు అనేక చట్టాలు, ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని మహిళా సాధికారిత సాధించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు అన్నారు. ఎచ్చెర్ల సాంకేతిక శిక్షణ కేంద్రం (స్కిల్ కాలేజ్)లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ప్రగతికి విద్య కీలకమని చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు, స్కిల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసమే మహిళా ప్రగతికి సోపానం

శ్రీకాకుళం: వ్యక్తిత్వ వికాసమే మహిళా ప్రగతికి సోపానం అవుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శక్తి ఎంపవరింగ్ ఉమెన్ అసోసియేషన్, శ్రీప్రగతి మహిళా మండలి ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం, మహిళ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి అధ్యక్షురాలు పైడి రజని, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ శ్రీదేవిలు మాట్లాడుతూ మహిళలు చరిత్రను తిరగరాస్తూ అన్ని రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చుతున్నారన్నారు. అనంతరం మెజీషియన్ శ్రీనివాసరాజు చేసిన ఇంద్రజాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారి పి.జయంతి, కౌన్సిలర్ సరోజ, కోట సావిత్రమ్మ, పైడి స్వర్ణలత, రజనీరాజా, వైస్ ప్రిన్సిపాల్ పి.శంకరనారాయణ, సీహెచ్ కృష్ణారావు, కొంక్యాణ వేనుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆటల పోటీలు

శ్రీకాకుళం అర్బన్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నగరంలోని నాగాశపువీధిలోని 1, 2 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని లెమన్‌స్పూన్, టగ్ ఆఫ్ వార్, టెన్నీకాయిట్, చైర్‌పోటీలను నిర్వహించారు. గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు.

అన్ని రంగాల్లో ముందుండాలి

లావేరు: మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని లావేరు ఎంపీడీఓ కె.సురేష్‌కుమార్ అన్నారు. మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో లావేరు వైకేపీ కార్యాలయంలో విధి నిర్వహణలోఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏపీఎం ఎం.మాధవీలత, అధ్యక్షులు, వీఓఏలను ఎంపీడీఓ సన్మానించారు. ముగ్గులు, ఆటలు, పాటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధి ఏపీవో ఆర్.సత్యవతి, ఎంఎంఎస్ అధ్యక్షురాలు కె.కళావతి, సీసీలు దమయంతి, గౌరీ, రమేష్, గురుబాల తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం పాతబస్టాండ్: మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఉద్యోగులు



శ్రీకాకుళం: మహిళా ప్రతినిధులను సత్కరిస్తున్న దృశ్యం

సుధాకర్‌ను ఎమ్మెల్సీగా గెలిపిద్దాం


గార: ఓటర్లతో మాట్లాడుతున్న ఎంపీపీ గొండు రఘురామ్


శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం పీఎన్ కాలనీ: పట్టభద్రులకు కరపత్రం అందిస్తున్న పద్మావతి తదితరులు

గార: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్ సీపీ మద్దతుతో పోటీ చేస్తున్న సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపిద్దామని ఎంపీపీ గొండు రఘురామ్ అన్నారు. మంగళవారం రామచంద్రాపురం పంచాయతీ శిమ్మపేట, అంబటివానిపేట, జొన్నలపాడు కాలనీల్లో పట్టభద్ర ఓటర్లను కలిసి సుధాకర్‌కు మద్దతివ్వాలని కోరారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీలు పట్టభద్రుల సమస్యలు పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రాజశేఖర్, సర్పంచ్ గొలివి వెంకటరమణ మూర్తి, ఎంపీటీసీ రుప్ప శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లావేరు: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు కోరారు. మురపాకలో సుధాకర్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సుధాకర్‌కే ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పెయ్యల లక్ష్మణరావు, తేనేల విద్యాసాగర్, వడ్డి అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని జెడ్పీటీసీ, రాష్ట్ర మహిళా ఆర్థిక సహకార సంస్థ అధ్యక్షురాలు బల్లాడ హేమమాలినీ రెడ్డి అన్నారు. కుప్పిలి మోడల్ స్కూల్, హైస్కూల్, అజ్జరాం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులకు కరపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు జరుగుళ్ల శంకరరావు, సనపల నారామణరావు, బల్లాడ జనార్దనరెడ్డి, బల్లాడ ఇందుమతి, బోర సాయిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్/శ్రీకాకుళం పీఎన్ కాలనీ: సీతంరాజు సుధాకర్‌కే తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మునిసిపల్ మాజీ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, ద్వారపు అజిత్‌కుమార్ కోరారు. నగరంలోని 11, 12వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జిలు, సచివాలయ కన్వీనర్లు ఇ.శోభన్, జేఎం శ్రీను, లబ్బ శ్రీను, ఎంఎ బేగ్, కె.హరి, సారథి, రుప్ప గిరి, డి.అప్పారావు, గృహసారథులు పాల్గొన్నారు.


ఎచ్చెర్ల క్యాంపస్: కుప్పిలిలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


లావేరు: మురపాకలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

పక్కాగా పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు

రణస్థలం: ఈ నెల 13న జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు పక్కాగా ఉండాలని శ్రీకాకుళం ఆర్డీఓ బొడ్డేపల్లి శాంతి అన్నారు. రణస్థలం హైస్కూల్లోని పోలింగ్ కేంద్రాలు 66, 67లను మంగళవారం పరిశీలించారు. విద్యుత్, తలుపులు, కిటికీలు, మరుగుదొడ్లు, రైలింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్, ఎన్నికల డీటీ జి.కె.శ్రీనివాసరావు, మండల సర్వేయర్ రవికుమార్, ఆర్ఐ శ్రావణి, వీఆర్వోలు అప్పలనాయుడు, రామస్వామి, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, పంచాయతీ కార్యదర్శి ఆదినారయణ, హైస్కూల్ హెచ్ఎం రాజా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం: మండల కేంద్రం జి.సిగడాంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పప్పల వేణుగోపాలరావు, ఎస్ఐ సామంతుల రామారావు మంగళవారం పరిశీలించారు. విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు.

కార్యక్రమంలో ఎంఈఓ అరసాడ రవి, ఆర్ఐ రామచంద్రరావు, వీఆర్ఓలు భూపతి నర్సింగరావు, సిరుగుడు వినోద్ కుమార్, హెచ్ఎం సీర రాము తదితరులు పాల్గొన్నారు.

శిష్టకరణాల అభ్యున్నతికి కృషి


ఆర్.కృష్ణయ్యను సన్మానిస్తున్న శిష్టకరణ సంఘ నాయకులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): సామాజికంగ, రాజకీయంగా వెనుకబడిన శిష్టకరణాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. విశాఖపట్నంలో జరిగిన శిష్టకరణ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతోమంది విద్యావేత్తలను, రాజకీయ గురువులను తయారుచేసిన చరిత్ర శిష్టకరణాలకు ఉందన్నారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణలకు సత్కరించారు. కార్యక్రమంలో శిష్టకరణ కార్పొరేషన్ చైర్మన్ అనుష్క, సంఘ నాయకులు బెహరా భాస్కరరావు, పోలుమహంతి ఉమామహేశ్వరరావు, డి.వి.కృష్ణారావు, డాక్టర్ శ్రీనివాస పట్నాయక్, డబ్బీరు శ్రీనివాసరావు, బలివాడ మల్లేశ్వరరావు, ఆర్.వి.ఎస్.శర్మ, బి.రఘు తదితరులు పాల్గొన్నారు.

సుధాకర్ గెలుపును కానుకగా ఇద్దాం


మాట్లాడుతున్న వై.వి.సుబ్బారెడ్డి

పీఎం పాలెం: ఎమ్మెల్సీగా సుధాకర్ గెలుపును కానుకగా ఇచ్చి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని పరిపాలన రాజధానికి ఘన స్వాగతం పలుకుదామని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. విశాఖ జిల్లా పీఎం పాలెంలోని వైఎస్సార్ సీపీ ఎన్నికల కార్యాలయంలో ఉత్తరాంధ్ర కళింగ వైశ్యుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళింగ వైశ్యుల ఆర్థిక, సామాజిక ప్రగతికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘాల అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్, కళింగ వైశ్యుల సంఘ అధ్యక్షుడు శ్రీనివాసరావు, రాష్ట్ర కలింగ వైశ్యుల కార్పొరేషన్ చైర్మన్ సూరిబాబు, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

వైభవంగా డోలోత్సవం


గుడివీధిలో డోలోత్సవం పూజలు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని గుడివీధిలో ఉమా రుద్రకోటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం డోలోత్సవం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఆరవెల్లి శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో రుక్మిణీ, సత్యభామా సమేత వేణుగోపాలుని ఉత్సవమూర్తులను పల్లకిలో ఉంచి మేళతాళాలతో డోలో మండపానికి ఊరేగింపుగా తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ సుంకరి కృష్ణ, ఈఓ రాధాకృష్ణ, సభ్యులు నగేష్, బాలామణి, ఆదిబాబు, హైమావతి, వేద పండితులు తెన్నేటి విక్రమశర్మ, ఆదిత్యశర్మ పాల్గొన్నారు.

22న సరిగమ పదనిస సుస్వరాలు

శ్రీకాకుళం కల్చరల్: ఉగాది సందర్భంగా మణి పాత్రుని క్రియేటివ్ అకాడమీ (ఎం.సి.ఎ) ఆధ్వర్యంలో ఈ నెల 22న అరసవల్లి ఆదిత్యనగర్ కాలనీలో సరిగమపదనిస సుస్వరాల ఎంపిక కార్యక్రమం ఉంటుందని అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు మణి పాత్రుని నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. 16 ఏళ్లు పైబడిన వారంతా పాల్గొనవచ్చునని పేర్కొన్నారు. ఎంపికైన వారికి అకాడమీ ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆల్బమ్స్, చిత్రాలలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. విజేతలకు సినీనటులు, డైరెక్టర్ ఎస్.ఎస్.పట్నాయక్, సినీగేయ రచయిత బాసంగి సురేష్‌లచే ఉగాది పురస్కారాలు అందజేస్తామని పేర్కొన్నారు. వివరాలకు 8328208062, 8639602113 నంబర్లను సంప్రదించి ఈ నెల 19లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

వెంకటస్వామి మృతికి సంతాపం


వెంకటస్వామి (ఫైల్)

జి.సిగడాం: మండలంలోని ధవళపేటకు చెందిన పీవీఎస్ ఫౌండేషన్ అధినేత పేడాడ వెంకటస్వామి (71) మంగళవారం మృతిచెందారు. విద్య, వైద్య సేవలతోపాటు జిల్లా వ్యాప్తంగా గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలను స్థాపించి విశేష సేవలు అందించారు. ఈయన కుమారుడు పేడాడ రామ్మోహనరావు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

వారసత్వ సంపద చిహ్నాలను గుర్తించాలి

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం గత చరిత్ర వైభవ చిహ్నాలను గుర్తించే ప్రయత్నాలు ప్రారంభించాలని ఇంటాక్ కన్వీనర్ ఎస్.సన్యాసిరావు కోరారు. జిల్లా కేంద్రంలోని రెడ్‌క్రాస్ భవనంలో మంగళవారం ఇంటాక్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో ప్రసిద్ధి చెందిన మెట్ల బావులు రెండు ఉన్నాయని, వాటిని స్వచ్ఛంద సంస్థల సహకారంతో పునరుద్ధరించాలని, ఈ నెల 23న కార్యనిర్వాహక వర్గ సభ్యులతో కొన్ని చారిత్రక ప్రదేశాల సందర్శన చేపట్టాలని, పర్యాటక శాఖ అధికారి నారాయణరావు సూచనల మేరకు యువ పర్యాటక క్లబ్‌ల ఏర్పాటుకు కృషి చేయాలని తీర్మానించారు. సమావేశంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి నారాయణరావు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, అదనపు కన్వీనర్ వి.జగన్నాథంనాయుడు, నటుకుల మోహన్, మాజీ కన్వీనర్ కె.వి.జె.రాధాప్రసాద్, సురంగి మోహనరావు, కొమ్ము రమణమూర్తి, హారికా ప్రసాద్ పాల్గొన్నారు.

స్వాతీ సోమనాథ్‌కు 'ఆచార్య' అవార్డు

శ్రీకాకుళం కల్చరల్: శ్రీకాకుళం రూరల్ మండలం పరిధిలోని సంప్రదాయం గురుకులం డైరెక్టర్ స్వాతీ సోమనాథ్‌కు తారా ఆర్ట్స్ ఇంటర్నేషనల్ అకాడమీ సంస్థ ఆచార్య అవార్డుతో సత్కరించింది. భరత నాట్యకళలో అందిస్తున్న సేవకు గాను సోమవారం రవీంద్రభారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా స్వాతీ సోమనాథ్‌ను పలువురు అభినందించారు.

అందుబాటు ధరల్లో జనరిక్ మందులు

శ్రీకాకుళం కల్చరల్: పేద, మధ్య తరగతి వారికి అందుబాటు ధరల్లో జనరిక్ మందులు అందిస్తున్నామని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని జనరిక్ మెడికల్ స్టోర్స్ ఐదో వార్షికోత్సవ ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కో ఆర్డినేటర్ కె.సత్యనారాయణ, పరిపాలనాధికారి ఎ.నర్సింగరావు, మేనేజర్ గుణాకరరావు, చిన్మయిరావు, బి.శ్రీధర్, ఫార్మాసిస్టు ప్రియాంక, ప్రకాష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.